## క్లుప్తంగా

### పైపులైన్ లీకేజీకి మరమ్మతులు



పొట్టపెల్లి వద్ద సరి చేసిన పైపు లీకేజీ

సాక్షి స్పందన

**లక్ష్మణచాంద:** మండలంలోని పొట్టపెల్లి(కే), రాచాపూర్ గ్రామాల వద్ద మిషన్ భగీరథ పైపులైన్లకు లీకేజీ ఏర్పడి సమీపంలోని పొలాల్లోకి నీరు చేరింది. దీనిపై ఈ నెల 17న సాక్షిలో పైపులైనుకు మరమ్మతు చేయరూ శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన మిషన్ భగీరథ అధికారులు గురువారం ఆయా గ్రామాలకు వెళ్లి పైపులైన్ లీకేజీలకు మరమ్మతులు చేశారు.

### సంక్షేమ పథకాలపై కళాజాత

**సోన్:** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తవుతున్న సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారథి ఆధ్వర్యంలో ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ వేడుకలను గురువారం మండలంలోని కద్తాల్ గ్రామంలో నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను కళాకారులు తమ పాటలతో ప్రజలకు వివరించారు. ఇందులో గ్రామ కార్యదర్శి సుమయ్యద్ తస్కిన్, కళాకారులు పాల్గొన్నారు.

### గుడుంబా విక్రేతల బైండోవర్

**ఖానాపూర్:** పట్టణంతోపాటు మండల పరిధిలో గుడుంబా విక్రయిస్తూ పట్టుబడ్డ నలుగురిని గురువారం తహసీల్దార్ శివరాజ్ ముందు బైండోవర్ చేసినట్లు ఎక్సైజ్ ఎస్సై అభిషేక్ తెలిపారు. మండలంలోని రంగపేట్, మేడమ్‌పల్లి గ్రామాలకు చెందిన అశోక్, అనసూర్యతోపాటు పట్టణంలోని శాంతినగర్‌కు చెందిన సూరలక్ష్మి, బొంగోని లక్ష్మిలను బైండోవర్ చేసినట్లు తెలిపారు. ఎవరైనా గుడుంబా విక్రయిస్తే తమకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.

### 'వర్గీకరణ పేరిట చిచ్చు'



జెండా ఆవిష్కరణలో పాల్గొన్న నాయకులు

**ఖానాపూర్:** అన్నదమ్ముల్లా కలిసి ఉన్న ఎస్సీల మధ్య వర్గీకరణ పేరిట కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చిచ్చుపెడుతున్నాయని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నాయకులు అన్నారు. గురువారం పట్టణంలోని శివాజీనగర్ ఎస్సీ కాలనీలో మాల మహానాడు ఆధ్వర్యంలో నిర్వహించిన జెండా ఆవిష్కరణలో మాట్లాడారు. ఈ సందర్భంగా మాలలు, వాటి ఉపకులాల హక్కుల కోసం పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు. ద్యావతి రాజేశ్వర్, దాసరి రాజన్న, నేతశ్యాం, రాజగంగన్న, రాచమల్ల అశోక్, రాజేశ్వర్, సతీశ్ తదితరులున్నారు.

### కేజీబీవీలో వైద్యపరీక్షలు




వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది

**దిలావర్‌పూర్:** మండలకేంద్రంలోని కేజీబీవీలో విద్యార్థినులకు గురువారం స్థానిక పీహెచ్‌సీ సిబ్బంది వైద్య పరీక్షలు నిర్వహించారు. జ్వరంతో బాధపడుతున్న పలువురు విద్యార్థినులకు మందులు అందజేశారు. ఎస్‌వో అపర్ణ, ఏఎన్‌ఎం పుష్ప, ఆశాలు శోభ, గంగామణి, ఎస్‌ఆర్టీలు పాల్గొన్నారు.

### దొరికిన ఫోన్ అప్పగింత

**సోన్:** నిర్మల్‌లోని శాంతినగర్‌కు చెందిన ఓల్లెపు తిరుపతి గోదావరిలో స్నానం చేసేందుకు సోన్ వచ్చి మొబైల్, రూ.మూడు వేల నగదు పోగొట్టుకున్నాడు. సోన్‌కు చెందిన సుమేశ్‌కు మొబైల్, నగదు దొరకగా స్థానిక పోలీస్‌స్టేషన్‌లో అప్పగించాడు. గురువారం తిరుపతిని సోన్ రప్పించి..ఎస్సై కె.గోపి, సిబ్బంది సమక్షంలో బాధితుడికి అందజేశారు. సుమేశ్ నిజాయతీని మెచ్చుకున్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది శంకర్, తహెర్ ఖాన్, శేఖర్ తదితరులు ఉన్నారు..

### నిర్మల్ ఎమ్మెల్యే పరామర్శ



పరామర్శిస్తున్న ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి

**లక్ష్మణచాంద:** లక్ష్మణచాంద తాజా మాజీ సర్పంచ్‌రెడ్డి అనారోగ్యం బారిన పడి హైదరాబాద్ నిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి గురువారం నిమ్స్ వెళ్లి ముత్యంరెడ్డిని పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్యం గూర్చి కుటుంబసభ్యులను అడిగి తెలుసుకున్నారు.

# వరి కొయ్యలకు నిప్పు.. ముప్పే

- కాల్చితే భూసారం పోతుందంటున్న వ్యవసాయాధికారులు
- పొలంలోనే కలియదున్నాలని రైతులకు సూచన
- గ్రామాల్లో అవగాహన కల్పించాలంటున్న అన్నదాతలు



లోకేశ్వరంలో ఓ రైతు నిప్పుపెట్టడంతో కాలిన వరికొయ్యలు

వరి, మొక్కజొన్న, పత్తి పంటలు చేతికొచ్చిన తర్వాత.. ఆయా చేన్లలో వాటి అవశేషాలను రైతులు కాల్చకుండా, భూమిలో కుళ్లిపోయేటట్లు చేసేలా వ్యవసాయాధికారులు గ్రామాల్లోని రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. ఈనెల 19న రైతునేస్తం కార్యక్రమంలో భాగంగా రైతువేదికల్లోని అన్నదాతలు, వ్యవసాయాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఆయన చెప్పిన మాటలవీ.

**లోకేశ్వరం:** జిల్లాలో ప్రస్తుతం ఓవైపు వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయి. మరోవైపు ఇప్పటికే పంట కోసిన కొందరు రైతులు యాసంగి పనులకు సిద్ధమవుతున్నారు. ఈనేపథ్యంలో పొలం కోసిన రైతులు వరి కొయ్యలతోపాటు గడ్డిని కాల్చడం చేస్తుంటారు. దీంతో భూమికి మేలు చేసే మిత్రపురుగులు, సూక్ష్మజీవులు చనిపోతాయి. అలా కాకుండా రైతులు పొలంలోనే వరికొయ్యలను, గడ్డిని కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారి.. భూసారం పెరుగుతుందని భైంసారూరల్ వ్యవసాయాధికారి గణేశ్ పేర్కొంటున్నారు.

**ఒకసారి కాల్చితే 20 ఏళ్లు వెనక్కే..**

ఒకసారి వరికొయ్యలను కాలిస్తే భూమి గత 20 ఏళ్లలో పొందిన పోషకాలను కోల్పోతుంది. రోటోవేటర్‌తో దున్నడం ద్వారా కొయ్యలు చిన్న చిన్న ముక్కలుగా, పౌడర్‌గా మారుస్తుంది.రెండు బస్తాలు సూపర్‌ఫాస్పేట్ వేసి దున్నితే భూమి సారవంతంగా మారుతుంది.

**తగులబెడితే అనర్థాలు..**

- వరి మొదళ్లకు నిప్పుపెట్టడం ద్వారా వేడితీవ్రతకు క్రిమికీటకాలు నశించిపోయి భూమి సారాన్ని కోల్పోతుంది.
- వరికొయ్యల్లో ఉండే నత్రజని, భాస్వరం, పోటాషియం భూమిలో కలవకుండా మంటల్లో మాడిపోతాయి.
- వాతావరణ కాలుష్యం పెరుగుతుంది.పంట దిగుబడి పెంచే సూక్ష్మజీవులు చనిపోతాయి.
- ఖనిజ లవణాలు దెబ్బతింటాయి. మళ్లీ దిగుబడి కోసం క్రిమిసంహారక మందులు వినియోగించడంతో పెట్టుబడి పెరుగుతుంది.
- పొలాల్లో తిరిగే పాములు, తొండలు తదితర జీవరాశులు చనిపోయే ప్రమాదం ఉంది.
- గట్లు, గడ్డలపై ఉన్న చెట్లు బుగ్గవుతున్నాయి.

**కలియదున్నితే లాభాలు..**

- వరికొయ్యలను పొలంలోనే కలియదున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుంది. దీంతో పంట దిగుబడులు పెరుగుతాయి.
- దున్నే సమయంలో సూపర్‌ఫాస్పేట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మురిగి పోషకాలుగా మారుతాయి.
- డీఏపీ వినియోగం తగ్గుతుంది. కలియదున్నితే వరిమొదళ్లకు ఉన్న పోషకాలు నేలకు చేరతాయి. ఎకరాకు దాదాపు టన్ను ఎరువు తయారవుతుంది.
- మొక్కలకు 2శాతం నత్రజని, 4శాతం పాస్ఫరస్ అదనంగా లభిస్తుంది.
- జింక్, మాంగనీస్, ఇనుము వంటి సూక్ష్మ ధాతువులు పెరిగి పంటకు మేలు చేస్తా యి.
- నేలలో కరగని ములకాలను అనుకూలంగా మారుస్తోంది.నీటి నిల్వ పెరుగుతుంది.

# అన్నివర్గాల అభివృద్ధికి కృషి



కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

**ముధోల్:** అన్నివర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేస్తానని ముధోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ అన్నారు. గురువారం ముధోల్‌లో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘ భవనాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. కుల సంఘాల సభ్యులు ఐక్యతతో ఉంటూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని సూచించారు. ముదిరాజ్ సంఘ సభ్యులు, నాయకులు పాల్గొన్నారు.

# 'మాలలంతా ఏకతాటిపై ఉండాలి'



కుభీర్‌లో కరపత్రం ఆవిష్కరిస్తున్న నాయకులు

**కుంటాల:** మాలలంతా ఏకతాటిపై ఉండాలని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట కమిటీ తాలూకా ఉపాధ్యక్షుడు మగ్గిడి దిగంబర్ పేర్కొన్నారు. డిసెంబర్ 1న హైదరాబాద్‌లో తలపెట్టిన చలో సింహగర్జన కరపత్రాలను గురువారం మండలంలోని పెంచికల్‌పాడ్ లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆ కమిటీ మండల కన్వీనర్ సాయి, సభ్యులు ఉన్నారు.

**కుభీర్:** మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనం వద్ద సింహగర్జన కరపత్రాలను ఎస్సీ వర్గీకరణ పోరాట సమితి నాయకులు ఆవిష్కరించారు. మాలలు సింహగర్జనకు తరలిరావాలని కోరారు. చాంద్‌రాం, రాహుల్, సందీప్, ధర్మకిరణ్ ఉన్నారు.

# కొనసాగుతున్న ఇంటింటి సర్వే



సారంగాపూర్ : సర్వే పరిశీలిస్తున్న అధికారులు

**సోన్:** మండలకేంద్రంతోపాటు గ్రామాల్లో సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే తొంభై శాతం పూర్తయినట్లు గురువారం ఎంపీవో ఖలీల్ హైమద్ తెలిపారు. సంగంపేట, సాకెర, లెఫ్ట్‌పోచంపాడ్ గ్రామాల్లో వందశాతం సర్వే పూర్తయిందన్నారు. మిగతా గ్రామాల్లో రెండు రోజుల్లో పూర్తి చేస్తామని పేర్కొన్నారు. సూపర్‌వైజర్ నిరీష, పంచాయతీ కార్యదర్శి భూపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సారంగాపూర్:** మండలంలోని జామ్‌లో నిర్వహిస్తున్న సర్వేను డీఎల్‌పీఓ రమేశ్ పరిశీలించారు. ఈసందర్భంగా పలు విషయాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఎంపీడీఓ లక్ష్మీకాంత్‌రావు, ఎంపీఓ అజీజ్‌ఖాన్, కార్యదర్శి ఉన్నారు.

**లక్ష్మణచాంద:** మండలంలోని గ్రామాల్లో ఇంటింటి సర్వే కొనసాగింది. సర్వే వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపరుస్తామని అధికారులు తెలిపారు.

# ఘనంగా మత్స్యకార దినోత్సవం



మామడ: కొరిటికల్‌లో పాల్గొన్న యువకులు

**ఖానాపూర్:** పట్టణంలోని ఇంద్రానగర్ కాలనీలో గురువారం గంగపుత్ర సంఘం ఆధ్వర్యంలో ప్రపంచ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా గంగపుత్రుల ఆరాధ్యదైవం భీష్మ పితామహుడి చిత్రపటానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షుడు పరిమి సురేశ్, ఉపాధ్యక్షుడు పరిమి రమేశ్, గడ్డమీది రవి, సురేశ్, ప్రణయ్, రమేశ్ తదితరులు ఉన్నారు.

**మామడ:** గంగపుత్రులు ఐక్యంగా ఉండి అన్ని రంగాల్లో రాణించాలని ఆ సంఘం జిల్లా ఐక్యవేదిక అధ్యక్షుడు పుట్టి రాజు అన్నారు. గురువారం మండలంలోని కొరిటికల్‌లో అంతర్జాతీయ మత్స్యకార దినోత్సవం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ రాజకీయాల కోసం చేపలు పట్టే వారిని మత్స్యకారులంటూ.. సంప్రదాయ మత్స్యకారులైన గంగపుత్రులకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో ఆ సంఘం సభ్యులు సుధాకర్, మహేశ్, హరీశ్, శ్రీనివాస్, మధు, అశోక్, భీమేశ్ ఉన్నారు.

**సారంగాపూర్:** మండలంలోని జామ్, సారంగాపూర్, కౌట్ల(బి), స్వర్ణ, ఆలూరు గ్రామాల్లో గంగపుత్రులు, బెస్త కులస్తులు ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం నిర్వహించారు. చెరువుల్లో ప్రత్యేక పూజల అనంతరం చేపలు పట్టి విక్రయించారు. ఆయా గ్రామాల సంఘాల అధ్యక్షులు కండెలభోజన్న, రమేశ్, పోశెట్టి, కార్యదర్శి భోజన్న, గోనుగొప్పుల రవి, ఆలూరు గ్రామ మత్స్యకార పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు పోశెట్టి తదితరులు ఉన్నారు.

# అభివృద్ధి పనులకు ప్రొసీడింగ్ అందజేత



ప్రొసీడింగ్ కాపీ అందిస్తున్న మాజీ ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

**భైంసాటౌన్:** లోకేశ్వరం మండలంలోని పలు గ్రామాల్లో రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ నిధులు మంజూరైనట్లు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుడు జి.విఠల్‌రెడ్డి తెలిపారు. గురువారం పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రూ.2.40 కోట్ల విలువైన పనుల ప్రొసీడింగ్ కాపీని గ్రామస్తులకు అందజేశారు. నిధులు మంజూరు చేసినందుకు జిల్లా ఇన్‌చార్జి మంత్రి సీతక్క, సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో రత్నాకర్‌రావు, భోజన్న, ముత్తగౌడ్, రమణారెడ్డి, నరేశ్, సాయిరెడ్డి, రాజు, సుధాకర్ ఉన్నారు.

**పరామర్శ**

**కుభీర్:** మండలకేంద్రానికి చెందిన బొడ్డు యశోద ఇటీవల పాముకాటుతో మృతిచెందగా బాధిత కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి పరామర్శించారు. మాజీ జెడ్పీటీసీ చవాన్ శంకర్, నాయకులు తూము రాజేశ్వర్, పెంటాజీ, కె.సాయినాథ్, రహూఫ్, సంతోష్ తదితరులున్నారు.

**సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణీ**

**కుభీర్:** మండలంలోని గొడ్సెర గ్రామానికి చెందిన బిట్లపు హన్మాండ్లుకు రూ.38,500 విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కు మంజూరైంది. మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి లబ్ధిదారుకు అందజేశారు. తూము రాజేశ్వర్, మాజీ జెడ్పీటీసీ శంకర్ తదితరులు ఉన్నారు.

## సంక్షిప్త వార్తలు

**క్లబ్ ఆధ్వర్యంలో మధుమేహ పరీక్షలు**

**నిర్మల్‌టౌన్:** జిల్లా కేంద్రంలోని బంగల్‌పేట్ మహాలక్ష్మి ఆలయ సమీపంలో గురువారం నిర్మల్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు. ఇందులో కాలనీకి చెందిన 39 మందికి మధుమేహ నిర్ధారణ పరీక్షలు చేశారు. మధుమేహం బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, వస్తే పాటించాల్సిన ఆహార పద్ధతులను వివరించారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు చంద్రమోహన్ రెడ్డి, కోశాధికారి లక్ష్మీనారాయణ గౌడ్, ప్రోగ్రాం చైర్మన్ నేరెళ్ల హనుమంత్, దామోదర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**సన్మానం**

**కుంటాల:** మండలంలోని ఓలా గ్రామానికి చెందిన దుండేవార్ సందీప్ ఇటీవల గ్రూప్–4 ఫలితాల్లో ప్రతిభ కనబర్చి మున్సిపల్ కార్యాలయంలో వార్డు ఆఫీసర్‌గా ఉద్యోగం సాధించాడు. ఇతడు కుంటాల గ్రంథాలయంలో పోటీపరీక్షలకు సన్నద్ధమయ్యాడు. గురువారం లైబ్రరీలో గ్రంథాలయ అధికారి మెంగ రాజు ఆధ్వర్యంలో సందీప్‌ను సన్మానించారు. కార్యక్రమంలో యువకులు నరేశ్, సంజీవ్, సంపత్, ప్రవీణ్, అరుణ్, ముత్యం, విజయ్, శివ తదితరులు పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పాలనలో రైతులకు పెద్దపీట**

**ఖానాపూర్:** కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పెద్దపీట వేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు బానావత్ గోవింద్ అన్నారు. గురువారం పట్టణంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సన్నరకాలకు రూ.500 బోనస్, రుణమాఫీతో అన్నదాతలకు మేలు జరుగుతుందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయాంలో రైతుబంధు ద్వారా భూస్వాములకే లబ్ధి జరిగిందని.. కానీ కాంగ్రెస్ హయాంలో రైతులకు న్యాయం జరుగుతుందని పేర్కొన్నారు.

**సీవీ రామన్ వర్ధంతి**

**కుంటాల:** మండల కేంద్రంలోని శాంతినికేతన్ పాఠశాలలో గురువారం నోబెల్ అవార్డు గ్రహీత సీవీ రామన్ వర్ధంతి నిర్వహించారు.

# మండలస్థాయి చెకుముకి పోటీలు



తానూరులో ప్రశంసాపత్రాలు అందుకున్న విద్యార్థులతో ఎంఈవో నరేందర్



లక్ష్మణచాందలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులతో ఉపాధ్యాయులు

**నిర్మల్‌రూరల్:** శాస్త్రీయ దృక్పథం పెంచేందుకు జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో గురువారం నిర్మల్ అర్బన్, నిర్మల్‌రూరల్ మండలాల్లోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ మినీస్టేడియంలో చెకుముకి పోటీలు నిర్వహించారు. ప్రశ్నపత్రాలను జిల్లా సైన్స్ అధికారి వినోద్ కుమార్ విడుదల చేశారు. ప్రతిభ చాటిన విద్యార్థులు ఈనెల 28న జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని పేర్కొన్నారు. ఇందులో గౌరవాధ్యక్షుడు ఆకుల సుదర్శన్, కొండా రాములు, జిల్లా ప్రధాన కార్యదర్శి రఫీక్, నరసయ్య తదితరులున్నారు.

**మామడ:** మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో గురువారం ఉన్నత పాఠశాలల విద్యార్థులకు మండలస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. కొరిటికల్ పాఠశాల విద్యార్థులు ప్రథమ, ద్వితీయ, కేజీబీవీ విద్యార్థిని తృతీయ స్థానంలో నిలిచి జిల్లాస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. హెచ్‌ఎం ఈశ్వర్, ఉపాధ్యాయులు మల్లయ్య, సాయిరాం ఉన్నారు.

**ముధోల్:** మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంపీడీవో శివకుమార్ ప్రశంసాపత్రాలు అందజేశారు.

**లోకేశ్వరం:** మండలకేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలంలోని ఉన్నత పాఠశాలల విద్యార్థులకు చెకుముకి పోటీలు నిర్వహించారు. మన్మద్ ఉన్నత పాఠశాలకు చెందిన అభినయ, అఖిల, అనసూయ, రాజూర పాఠశాలకు చెందిన సాయితేజ, అమాన్, నర్మాయిన్ ఆహేషా, కేజీబీవీకి చెందిన శ్వేత, రాధిక, మాయశ్రీ ప్రతిభ కనబరిచారు. కార్యక్రమంలో హెచ్‌ఎం సుధాకర్‌సింగ్, ఉపాధ్యాయులు కాశీరాం, చంద్రశేఖర్‌రావు, గంగాధర్ ఉన్నారు.

**లక్ష్మణచాంద:** మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మండలస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. కేజీబీవీ, పీచర, వడ్యాల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చారని నిర్వాహకులు తెలిపారు. హెచ్‌ఎం రాజు నాయక్, చెకుముకి పోటీల జిల్లా కన్వీనర్ నారాయణ వర్మ, ఉపాధ్యాయులు వినోద్, సురేశ్‌బాబు, గంగా సురేశ్, సాయిప్రసాద్, కిషన్,అశోక్ పాల్గొన్నారు.

**తానూరు:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండలస్థాయి చెకుముకి పోటీల్లో పలువురు ప్రతిభ కనబర్చారు. తెలుగు మీడియంలో ఎల్వి పాఠశాల విద్యార్థులు అఖిల, వైష్ణవి, లక్ష్మీకాంత్, ఇంగ్లిష్‌మీడియంలో భోసి పాఠశాల విద్యార్థులు స్వప్నిక, అశ్వంత్, విజయలక్ష్మి, రెసిడెన్షియల్‌లో కేజీబీవీ విద్యార్థినులు కె.ధనశ్రీ, ఎస్.స్వాతి, ప్రవళిక ప్రతిభ కనబరిచారు. వీరి కి ఎంఈవో నరేందర్ ప్రశంసాపత్రాలు అందజేశారు. వీరు ఈనెల 28న నిర్వహించే జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటారని ఎంఈవో తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎంలు సాయిబాబు, రాజశేఖర్, సైన్స్ ఉపాధ్యాయులు వందన, సుదర్శన్, భోజా రాం, దేవిదాస్, లక్ష్మి, గంగాసాగర తదితరులు పాల్గొన్నారు.

**భైంసాటౌన్:** పట్టణంలోని కేజీబీవీలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి పోటీలను ఎంఈఓ సుభాశ్ ప్రారంభించా రు. ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పా ల్గొనగా, మాటేగాం, కామోల్ జెడ్పీహెచ్ఎస్, భైంసా కేజీబీవీ తోపాటు పలు ప్రైవేట్ పాఠశాలల వి ద్యార్థులు జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. కేజీబీవీ ఎ స్ఓ జ్యోతి, జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షుడు బాజిరెడ్డి, హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నా రు.

**నర్సాపూర్(జి):** మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో జనవిజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మండలస్థాయి చెకుముకి పోటీలు నిర్వహించారు. ఇంగ్లిష్ మీడియంలో నర్సాపూర్(జి) జెడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు, తెలుగు మీడియంలో గొల్లమాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.

### సూచికలు ఏర్పాటు

**కుంటాల:** మండలంలోని కల్లూరు గ్రామ శివారులోని తిమ్మాపూర్ జోడు వాగులపై నిర్మించిన వంతెన గతేడాది కూలిపోయింది. రైతులు ప్రమాదకరంగా వాగు నుంచి పైపుపై నుంచి వెళ్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రైతులు ప్రమాదకరంగా వెళ్లకుండా పంచాయతీ కార్యదర్శి భోజన్న వంతెన సమీపంలో రక్షణగా సూచికలు ఏర్పాటు చేయించారు.

### నేడు సమస్యల పరిష్కార వేదిక

**లక్ష్మణచాంద:** మండలకేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్‌లో వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం శుక్రవారం సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఏఈ మహేశ్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాస్థాయి విద్యుత్ అధికారులు పాల్గొంటారని.. నిర్మల్‌రూరల్ సబ్‌డివిజన్ పరిధిలోని లక్ష్మణచాంద, నిర్మల్‌రూరల్, దిలావర్‌పూర్, సారంగపూర్, బీరవెల్లి సెక్షన్ పరిధిలో సమస్యలుంటే వినియోగదారులు వచ్చి ఫిర్యాదు చేయాలని సూచించారు.

### ఒకే రుసుం వసూలు చేయాలి

**భైంసాటౌన్:** పట్టణంలోని చిరువ్యాపారులందరికీ ఒకే తైబజార్ రుసుం వసూలు చేయాలని బీజేపీ పట్టణ నాయకులు కోరారు. ఈమేరకు గురువారం మున్సిపల్ కమిషనర్ రాజేశ్‌కుమార్‌ను కలిసి వినతిపత్రం అందించారు. మార్కెట్‌లో ఒక్కో వర్గానికి ఒక్కో రేటు తైబజార్ వసూలు చేస్తున్నారని.. దీనిపై పరిశీలించాలని వారు కోరారు. బీజేపీ ఫ్లోర్‌లీడర్ కపిల్ సిందే, పట్టణ అధ్యక్షుడు యనుపోతుల మల్లేశ్వర్, రావుల పోశెట్టి, అనిల్, వెంకటేశ్ ఉన్నారు.

### క్షేత్రస్థాయి బోధన

**ముధోల్:** మండలకేంద్రంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల విద్యార్థులను గురువారం క్షేత్రస్థాయి బోధనలో భాగంగా వారసంతకు వెళ్లి పలు అంశాలపై అవగాహన కల్పించారు. హెచ్ సారథిరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న మహా యాగం



స్వామివారు



పూజలు చేస్తున్న ఎమ్మెల్యే పాయల్ శంకర్

**నిర్మల్‌టౌన్:** లోక కల్యాణం కోసం జిల్లా కేంద్రంలోని డిగ్రీ కళాశాల ఎదుట చేపట్టిన శ్రీ వైష్ణవ ఆయుత చండీ అతిరుద్ర మహాయాగం వైభవంగా కొనసాగుతుంది. ఈనెల 10న ప్రారంభమైన 84వ విశ్వశాంతి మహాయాగ మహోత్సవాలు ఈనెల 25 వరకు కొనసాగనున్నాయి. బుధవారం రాత్రి శ్రీకృష్ణజ్యోతి స్వరూపానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో లక్ష్మీనృసింహస్వామి కల్యాణం నిర్వహించారు. ఆదిలాబాద్ ఎమ్మెల్యే పాయల్ శంకర్ హాజరై ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో నిర్మల్‌తోపాటు, చుట్టుపక్కల గ్రామాల ప్రజలు హాజరై పూజలు నిర్వహించారు.

### పాఠశాల భవనం ప్రారంభం

**తానూరు:** మండలంలోని భోసి గ్రామ శిశుమందిర్ పాఠశాలలో రూ.4 లక్షలతో నిర్మించిన అదనపు గదిని గురువారం ప్రారంభించారు. గతంలో విఠల్‌రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పాఠశాలలో అదనపు గది కోసం రూ.నాలుగు లక్షలు మంజూరు చేశారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షులు బశెట్టి రాజన్న, బీజేపీ మండలాధ్యక్షుడు చిన్నారెడ్డి, మాజీ సర్పంచ్ మహోన్‌గౌడ్, లక్ష్మణ్‌రెడ్డి, సుదర్శన్, వందన, దేవేందర్, హెచ్‌ఎం దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు.

### పూజలు

**కుంటాల:** మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయంలో గురువారం భక్తుల సందడి నెలకొంది. వివిధ ప్రాంతాల భక్తులు హాజరై బాబాను దర్శించుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం చేశారు.